

# ఇల్లాలి ముచ్చట్లు

## ఆంధ్రా నైట్స్ - 3

మా వారి 'స్నేహితసున్నా'లో హేమాహేమీలంతా వీర శూర దాన కర్ణులే కాని, పడక టింటి పోరాటాల్లో క్రుంగిపోయిన సంసార రథాల్ని లేవనెత్తలేని శాపగ్రస్తుల్లి!

"గురూజీ! మీ రెల్లాగ డొమెస్టిక్ ఫ్రంట్ లో జయించుకొస్తున్నార్సార్! మీ వాళ్ళు మీ చిరుతరుగుళ్ళకు మిమ్మల్నేవీ అన్రా? మా వాళ్లు మమ్మల్ని ఓడ ప్రయాణీకులు నీటి దొంగల్ని చూసినట్లు చూస్తార్ సార్! తలుపు త్రిస్తూక, తీస్తే విస్తరి ముందు కూచున్నాక వడ్డించిన వస్తువులతోపాటు, కడుపు నిండేలా వడ్డించే ఇనిస్టులు, ఆ పైన మూడంటెలు - తల్చుకుంటే వారాత్తరబడి అలక పాన్పులు- మాకు గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయ్ సార్! ఇల్లాలి చేత చివాట్లు తినకుండా నెగ్గుకొస్తున్నందుకు మీకు సంసార వీరచక్రం ఇవ్వాలనుకుంటున్నాం సార్' అని హీరోలా తన్ను పొగిడేస్తున్నారని మా వారి బడాయిలు- వినివిని 'సిగ్గులేని తనానే చివర్లో' అనుకునే వాళ్ళని ఏంచేస్తాం లెమ్మని ఊరుకుంటా. ఈ షారుకోడాలు రాజోయే తుఫాన్ల మధ్య మబ్బుల చాటు సూర్యుని ప్రతాపం లాంటిదని తెలుసుకోలేరు. రోజు పొట్లాట పెట్టుకోడానికి అరసీసా తేనె, డబ్బాడు గ్లూకోజు, ఏబిసీడీ విటమిన్లన్నీ తిని తయారుగావుండాలి. నిద్ర పోనివ్వకుండా సతాయిస్తూ మనం మరమేకులా కూచుంటే మన నిద్ర చెడుతుంది. అవే గ్రామఫోను రికార్డులు ఎన్నిసార్లని వింటాం- 'అబద్ధాలు వినడానికి మనకు సిగ్గేస్తుంది కాని చెప్పేవాళ్ళకి సిగ్గు వెయ్యదు కదా! రోజల్లా రేడియోలోనూ, పత్రికల్లోనూ విని వినీ మొగుడుగారు చెప్పే అబద్ధాలకు "యూటూ బ్రూటస్" అని లోపలనుకుని చిరునవ్వులు చిన్మ్యక ఏడుస్తూ కూచుంటే మొహం మొకప్పంతా పాడయి అచ్చమ్మల్లాగ బుచ్చమ్మల్లాగ తయారవుతాం. భర్తల శీలం గురించి వర్రీపడిపోతే వారికంటె ముందు మనం ముసలమ్మ లయిపోతాం.

జటకా గుర్రాల్నీ, బండెద్దుల్నీ, గాడిదల్నీ తోలడానికి చెర్నాకోలు పయోగపడినట్లు, అప్పుడప్పుడు భర్తలకీ వారి వారి మమ్మీలుంటేమమ్మీలు, డాడీలుంటే డాడీలు, పెదబావగార్లుంటే వారి చేత ఖర్చు లిప్పించేస్తూ "పద్మవ్యూహం"లోకి తోసేస్తుండాలి. ఏనాటికోటి రెండుసార్లు అమెరికా వారు సప్తమ నౌకాదళాన్ని హిందూ మహాసముద్రంలో దించి సత్తువ సంబల ప్రదర్శన చెయ్యారిగాని బలప్రయోగం చెయ్యడం. పై వాళ్ళ చేత మొట్టి



కాయత్రినిపించి మనం నెత్తికి గొప్పెరుమాన రాసి తల దువ్వాలి. అవడలో వున్న పురుషుడు అడిగినవీ అడగనివీ వరాలిచ్చేస్తాడు. అవన్నీ సంతకాలు పెట్టిన గ్రాంటు చెక్కుల్లా అప్పుడోటీ అప్పుడోటీ పైకి తీస్తూ ఆర్థిక వ్యవహారాలు మన చేయి దాటిపోనివ్వకుండా గుప్పిటి మూసే వుండాలి.

అంతే అర్ధనారీశ్వరత్వం తు. చ. తప్పకుండా పాటిస్తే సంసారనౌక చిల్లుపడకుండా 'సాగిపోద్ది'.

పోస్టు కార్డుల హరికథేవిటని చెప్మంటున్నారుకదా, చెప్తాన్నిసంది. మా వార్ని వాళ్ళ డాడీ చిచిమిన పొగ్గాడు చెక్కుటర్ధముల

వాడిగా వున్నప్పుడు పోస్టాఫీసుకెళ్లి
కార్డులు తెమ్మన్నారట. ఆ రో
మ్యాట్నీకి "ఢిషుం ఢిషుం
సినిమా వస్తే మా వారు (అప్పుడ
మా వారు కాదు లెండి, చిన్న
బ్బాయి, జిడ్డు మొహం, తలం
చెదుపురుని, మోకాళ్ళకు, మోచే
లకు దెబ్బల్తో, ప్రోగ్రెస్ కా
నిండా జీరోల్తో, దొంగచాటు
బీడీలు కాలుస్తూ, వాళ్ళచేత వీ
చేత వీప్మోద ఫడేల్ ఫడేల్మ
దెబ్బలుతింటూ, వాళ్ళమ్మ దగ్గ
కూరలు, పప్పులు, వుప్పు
అన్నిటి మీద కమీషన్ వ్యాపా
చేస్తూ, వీధుల్లో గోళీలు, బచ్చాల
బిళ్ళాకర్ర లాడుతూ. గాలిపట
లెగరేస్తూ, వాళ్ళ నాన్నగా
లైబ్రరీలోని డిక్షనరీలు, క్లాసిక్
సెకండ్ హాండ్ మా కెట్
అమ్మేస్తూ, పెద్ద స్టూడెంట్ల
గరల్సుకి లవ్ లెటర్లు రాసిపెడుతు
బస్టాండుకి రైలు స్టేషని
చుట్టాల్ని దిగబెట్టి అణా
పావలా ఈనాములు స్వీకరిస్తు
సినిమా కాయితాలు, వాల్ పోస్ట
పాటల పుస్తకాలు ప్రోగుచేస్తు
పక్కపిల్లాడి నోట్సులు గం
వాయించే మిఠాయిబండి వా
అమ్మేసి పకోడీలు తింటూ జ
చంద్రుళ్ళా విహరించే రోజుల్లో
పావలా పడకకోసం కార్డులధర
పెంచేసి, పోస్టుకార్డుల ధర
పెరిగాయని వాళ్ళ నాన్నగారి
చెప్పేసి సినిమాకు చెక్కేశార

పక్కింటాయనతో మా మా
గారు "మళ్ళీ పోస్టు కార్డుల ధర
పెంచేశారంటీ" అని వాపోయి
ర్మెంటుని తిట్టడం ప్రారంభించా
ఆ పొరుగింటాయన పొట్లకాయల
ప్పెక్కొ కొరికే వారట. "పె
లేదంట మీవాడే పెంచుంటాడ"
మా మామగార్ని ఫూల్లా చూశా
అప్పుడాయన చాలా బాధపడకుం
కొడుకు చమత్కారానికి హర్ష
నవ్వేసి "వీడీ ప్రపంచంలో నె
కొస్తాడు ఫర్లేద"ని సంతృప్తిచెం
"నేను పోయినా వాడి గురిం
దిగులు పడక"ని వాళ్ళమ్మకి హా
యిచ్చార్ట. ఇదెందుకు జెప్పానం
మా వారికి హరికథల్పె
ప్రావీణ్యం పెళ్ళిగాక ముందునిం
న్నందని మీకు మనవి జేయడానికి

—పురాణం సీ

## మా వారి హరికథలు

### లేక

## అర్ధరాత్రి వింతలు